## పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం



**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** తూర్పు నియోజకవర్గం పరిధిలోని పాత గుంటూరు 8వ డివిజన్‌లో ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ ఆశీస్సులతో రెల్లి సంఘ నాయకులు భూపతి నాగార్జున, బజంత్రి పవన్, మూర్తి, రాజా, గిరి, సాంబయ్య, కైలాష్, జగన్, యువత ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్‌లకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన 8వ డివిజన్ కార్పొరేటర్ యిర్రి ధనలక్ష్మి, సాయిలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రెల్లి కులస్తులను గుర్తించి వారు చేస్తున్న సేవా తాత్పర్యలను చాటి చెప్తూ పారిశుద్ధ్య కార్మికులు, చేతి వృత్తులకు గాను వారిని పైకి తెచ్చేవిధంగా సముచిత స్థానం కల్పించాలని శాసన సభలో ప్రస్తావించటం గొప్ప విషయమన్నారు. రెల్లి కులస్తులు పవన్ కళ్యణ్‌కి సదా రుణపడి ఉంటారని అన్నారు. 13వ డివిజన్ కార్పొరేటర్ సంకూరి శ్రీనివాస్, ఏటుకూరు గ్రామ కార్పొరేటర్ దాసరి దుర్గ (వాసు), 8వ డివిజన్ అధ్యక్షులు జడ సురేష్, దుర్గా ప్రసాద్, రెల్లి దురిశాల శ్రీను, సంగ నాయకులు పవన్, శివ కృష్ణ, సుధీర్, రాంబాబు, అంకీ, హేమంత్, కార్తీక్ పాల్గొన్నారు.

## పురపాలక సంఘం మార్కెట్లకు వేలం

**విశాలాంధ్ర-తెనాలి :** పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ఆధ్వర్యంలో వివిధ మార్కెట్లకు వేలంపాట కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు వ్యాపారస్తులు సంబంధింత పాటదారులు పాల్గొన్నారు. వేలంపాట ప్రశాంత వాతావరణంలో జరిగింది.

## ఈకేవైసీ చేయించుకోవాలి

**విశాలాంధ్ర- అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు సద్వినియోగపర్చుకోవాలంటే రేషన్ కార్డు దారులు ఈనెల 31వ తేదీ లోపు ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అమరావతి మండల తహశీల్దార్ మీసాల డానియేల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోనే ఉన్న అన్ని గ్రామాలలో రేషన్ కార్డు దారులు తమరేషన్ కార్డులో ఉన్న సభ్యులకు సంబంధించిన పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

## కాబూలు వడ్డీని తలపిస్తున్న శ్రీనిధి రుణాలు



**విశాలాంధ్ర-మేడికొండూరు:** గ్రామానికి చెందిన కార్తికేయ మహిళా గ్రూప్ సభ్యులు మేడికొండూరు స్టేట్ బ్యాంక్ నుంచి మే 25, 2023న రూ.3,50,000 శ్రీనిధి రుణాన్ని తీసుకున్నారు. మరుసటి నెల నుంచి క్రమం తప్పకుండా రూ.17,500లు 20 నెలలపాటు చెల్లించారు. తాము తీసుకున్న రుణానికి పడిన వడ్డీని తెలుసుకునేందుకు వెలుగు ఆఫీస్‌లోని సీసీని సంప్రదించగా 75 వేల 120 రూపాయలు వడ్డీ చెల్లించాలని ఆమె తెలిపారు. తాము చేసేది లేక సిసి చెప్పిన 75 వేల 120 రూపాయల చెల్లించిన గ్రూప్ సభ్యులు గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రీనిధి మేనేజర్ రాజ్ కుమార్ మంగళవారం మేడికొండూరు వెలుగు కార్యాలయాన్ని సందర్శించి ఫిర్యాదు చేసిన గ్రూపు సభ్యులను పిలిపించి విచారించారు. విచారణలో గ్రూప్ సభ్యులు తమ కట్టిన రసీదులను ఆయన ముందు ఉంచారు. వెలుగు ఆఫీస్ నుండి గ్రూపు ఎకౌంటు స్టేట్మెంట్ తీసిన రాజకుమార్ జూన్ 6వ తేదీ 2023న కట్టిన రూ.17,500ల రసీదు శ్రీనిధి ఎకౌంటుకు జమ కాకపోవటాన్ని గుర్తించారు. ఇది అప్పటి డ్వాక్రా

### లబోదిబోమంటున్న కార్తికేయ గ్రూప్

యానిమేటర్ రికార్డుల్లో నమోదు చేయకపోవడమే కారణమని తెలిపారు. బ్యాంకులో రుణం పొంది తిరిగి మరల బ్యాంకు శ్రీనిధి ఎకౌంటుకే జమ చేసిన నగదు తమ లోను ఖాతాలో కాకుండా ఎట్లా దారిమల్లుతాయని గ్రూప్ సభ్యులు రాజ్ కుమార్‌ను ప్రశ్నించారు. గతంలో పనిచేసిన డ్వాక్రా యానిమేటర్ జ్యోతిని వద్ద ఉన్న రికార్డులు పరిశీలించి వివరాలు తెలుపుతానని ఆయన గ్రూప్ సభ్యులకు తెలిపారు. మొత్తంగా కార్తికేయ గ్రూపు సభ్యులు తీసుకున్న రుణానికి గాను రూ.31,350 రూపాయలు అదనంగా చెల్లించినట్లు తమ విచారణలో వెల్లడైనట్లు రాజ్ కుమార్ తెలిపారు.

## కౌలు రైతులను ఆదుకోవాలి



**విశాలాంధ్ర-తాడికొండ:** భూమిలేని కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి. జగన్నాథం కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఎలాంటి హామీ లేకుండా రుణాలు మంజూరు చేయాలని , ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. రైతులకు పంట రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ ఉద్యోగి కళ్యాణికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు, కుర్ర అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## బాజీ బాబా ఉరుసుకు ఏర్పాట్లు పూర్తి

**విశాలాంధ్ర-పెదకాకాని:** మండల కేంద్రమైన పెదకాకానిలోని బాజీ బాబా దర్గా 537 ఉరుసు మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు దర్గా కార్యనిర్వహణాధికారి షేక్ ముక్తార్ భాష తెలిపారు.

మంగళవారం దర్గా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ముక్తార్ భాష మాట్లాడుతూ వచ్చిన భక్తులకు ప్రత్యేక స్నానపు గదులు ఉండటానికి ప్రత్యేక వసతి, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఉరుసు మహోత్సవానికి వర్క్ బోర్డ్ తరపున ఇబ్రహీం బేగ్, మహమ్మద్ హుస్సేన్ ఇద్దరు అధికారుల పర్యవేక్ష ణలో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తారని తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌కు సీసీ కెమెరాల వితరణ



**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** సమాజ సేవ కార్పొరేట్ సంస్థల బాధ్యతగా భావించి సివిల్, క్రిమినల్ కేసులు త్వరితగతిన దర్యాప్తు చేయటానికి దోహదపడే 16 సీసీ కెమెరాలను కొత్తపేట పోలీస్ స్టేషన్‌కు అందజేసినట్లు హిందూ ఫార్మశీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జూపూడి రంగరాజు కొత్తపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వీరయ్యకు 16 సీసీ కెమెరాలను అందజేశారు. కొత్తపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరయ్య మాట్లాడుతూ నేరాల దర్యాప్తుకు, నియంత్రణకు ఈ కెమెరాలు చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా హిందూ కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వీరయ్యను, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డిలను కళాశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధసూధనరావు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ప్రత్యూష, వివిధ విభాగాల విభాగాధిపతులు, సచివాలయ మహిళా పోలీసులు ఎం.సునీతారాణి, కె.భవానీ తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ కుమార్‌కు తెలుగు కళా సమితి అమెరికా వారి ఆహ్వానం



**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** అమెరికాలోని న్యూ జెర్సీ నగరానికి చెందిన తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ వారి తెలుగు కళా సమితి నుండి గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యుడు, రుద్ర కళాక్షేత్రం సంస్థ ప్రచార్యులు, నాట్య విశారద మాచిరాజు రాజేష్ కుమార్‌కు అమెరికా ఏప్రిల్ 12న నిర్వహించే ఉగాది సంబరాల సందర్భంగా ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా నాట్యాచార్యులు రాజేష్ కుమార్ మాట్లాడుతూ న్యూ జెర్సీ నగరంలో దశాబ్దాలుగా కళలు, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో తెలుగు వారి కోసం కృషి చేస్తున్న తెలుగు కళా సమితి ద్వారా ఆహ్వానం అందుకోవటం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. కూచిపూడి నాట్య కళా ప్రాశస్తంపై తాను ఉపన్యాసించడంతో పాటు రెండవ రోజు కూచిపూడిపై విద్యార్థిలకు కార్యశాల నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.


## చిలకలూరిపేట పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.564/2020/ఎ1 తేది: 25-03-2025

**వాయిదా నోటీసు**

చిలకలూరిపేట పురపాలక సంఘమునకు చెందిన వివిధ మార్కెట్లలో ఆశీలు వసూలు చేసుకునే హక్కులకు సంబంధించి ఈ కార్యాలయపు బహిరంగవేలం నోటీసు **ఆర్.ఓ.సి.నెం.564/2020/ఎ1 తేది:19-03-2025** ప్రకారము **తేది.25-03-2025న మంగళవారం ఉదయం 11.00 గం॥**లకు నిర్వహించిన వేలంలో ఆశించిన పాట మొత్తమును పాట దారులు పాడనందున సదరు వేలం పాటలను వాయిదా చేయడమైనది. తిరిగి సదరు బహిరంగ వేలములను **ది.27-03-2025 గురువారం ఉదయం 11.00** గం॥లకు నిర్వహించబడునని తెలియజేయడమైనది.

**గమనిక :-** ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు తెలుసుకోవచ్చును.

**కమీషనరు**
**చిలకలూరిపేట పురపాలకసంఘం**


## శిశిరం సినిమా షూటింగ్ ప్రారంభం



**విశాలాంధ్ర-తెనాలి :** విద్య నేపధ్యంలో తెరకెక్కనున్న బాలల చిత్రం శిశిరం షూటింగ్ సోమ, మంగళవారాలలో తెనాలి పట్టణంలో పలు ప్రదేశాలలో జరిగింది. తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూలులో సినిమా సన్నివేశాలను చిత్రీకరించారు. ప్రముఖ సంగీత దర్శకుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు, సీపీఐ నాయకులు బొల్లిముంత కృష్ణ క్లాప్ కొట్టి ప్రారంభించారు. మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీనారాయణ శిశిరం చిత్రంలో ఒక సన్నివేశంలో నటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్టిఈ) యాక్ట్‌పై విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య అవసరాలపై సందేశాత్మక చిత్రాలు తీయడం హర్షణీయమన్నారు. కనపర్తి రత్నాకర్ చిత్రీకరిస్తున్న ఈ చిత్రంలో నటించడం ఆనందంగా ఉందన్నారు. వివేకా పాఠశాల డిన్ ఎస్.తులసి పద్మజ, లుక్కా సోమేష్, కనపర్తి మధుకర్, గుజ్జర్లమూడి కృపాచారి, వసంత యామిని, బెల్లంకొండ వెంకట్, అయినాల మల్లేశ్వరరావు, ప్రముఖ చైల్డ్ ఆర్టిస్ట్ తండేల్ ఫేమ్ లిటిల్ స్టార్ భానుప్రకాష్, మాస్టర్ పుష్కర్, బేబి అమృత, ప్రిహాన్స్, సిస్టర్స్, కోటేశ్వరరావు, గోము, తులసి, ప్రియాంక, డాక్టర్ జీవనలత తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నట్లు తెలిపారు. డైరెక్టర్ రత్నాకర్ మాట్లాడుతూ ప్రముఖ మ్యూజిక్ సంస్థ ఆదిత్య మ్యూజిక్ ద్వారా సినిమాలోని పాటలు విడుదల చేసినట్లు తెలిపారు. సంగీత దర్శకుడు శాండీ అద్దంకి, కథ, స్క్రీన్ ప్లే వెంకట్ ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ ఎం.మురళీకృష్ణ, కెమెరా డి.మధు, స్టిల్స్ ఎస్ఎస్‌విశేఖర్, డి.నాగరాజు, చరణ్, ప్రొడక్షన్ డిజైనర్ తదితరులు పనిచేస్తున్నట్లు తెలిపారు.


Protium

## ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా తెలిసినది)
రిజిస్టర్డ్ ఆఫీస్: నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే మీదుగా, కమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గొరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063

### స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం నోటీసు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులను ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ అని చదువుకునేది) లాంఛనంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనదని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది. సదరు హామీగా పెట్టబడిన ఆస్తులను "ఎచ్చట ఉన్నది ఉన్నట్లు", "ఏముంటే అది" మరియు "అచ్చట ఉన్నది ఏమైనా" ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని తెలియజేయడమైనది. మేము వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించెదమని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. రుణఖాతా సంఖ్య 2.రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు, 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేదీ 5. సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి 6.లాంఛనప్రాయ స్వాధీనత తేదీ 7. బకాయి మొత్తం (తేదీ ప్రకారం) | 8.ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు | 9. రిజర్వు ధర 10. ధరావత్తు సొమ్ము డిపాజిట్ 11. బిడ్ పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేదీ మరియు సమయం 13. ఇఎండి సమర్పణకు చివరి తేదీ 14. ఆస్తి తనిఖీ తేదీ |
| --- | --- | --- | --- | --- |
| 1. లోన్ ఎకౌంట్ నెం. **GS032LAP736127**, 2. (ఎ)శరవన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ (బి) వట్టికూటి సైదారావు , (సి) సందీప వట్టికూటి (డి) శరవన్ స్పైసెస్ (సహ-రుణగ్రహీత) అందరి నివాస చిరునామా: 26/8/27, శ్రీ శ్రీనివాసం అపార్ట్‌మెంట్, మస్తాన్ దర్గా వెనుకపక్క, ఫ్లాట్ నం.2బి, నాగారంపాలెం, గుంటూరు-522 004 మరియు ఎసి 0.40 సెంట్ల బహిరంగ స్థలం, ఆర్.ఎస్.నం.557బి, సర్వే నం.557/బి1, ప్రస్తుత సర్వే నం.557/బి1/ఎ, పాత పట్టా నం.4947, పెదకూరపాడు గ్రామం, గ్రామ పంచాయతీ, పెదకూరపాడు మండలం, ఎస్.ఆర్.ఓ పెదకూరపాడు, గుంటూరు వద్ద మరియు డోర్ నం.13-155, అసెస్మెంట్ నం.2555, ఏసిసి షీట్ పైకప్పు కమర్షియల్ షెడ్, డివిజన్/ఆర్.ఆర్.ఎస్.నం. 74/ఎ, పాత పట్టా నం.2589, బిల్డింగ్ పర్మిట్ నం.1168/0112/బి/పిడిఎన్‌కెయుఆర్‌డియు/కెపిడి/2-21, పెదకూరపాడు గ్రామం & జిపి నరసరావుపేట మండలం & సబ్ డివిజన్, గుంటూరు జిల్లా -522 402 వద్ద. | 4. తేదీ: 14 ఆగస్టు, 2024 5. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల చట్టబద్ధమైన వ్యవధిలోగా చెల్లింపు పరిపూర్ణమయ్యేవరకు మా నోటీసు డిమాండ్‌చేసినట్లుగా ఇతర చార్జీలతో ఆగస్టు 02, 2024 నుండి 18% భవిష్యత్తు వడ్డీతో ఆగస్టు 02, 2024 నాటికి రూ. **2,37,60,436.94/-** (రెండు కోట్ల ముప్పైఏడు లక్షల అరవై వేల నాలుగు వందల ముప్పైఆరు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) 6. **15-ఫిబ్రవరి -2025** 7. మార్చి 25, 2025 నాటికి **రూ.25553956.85/-** (రెండు కోట్ల యాభై ఐదు లక్షల యాభైమూడు వేల తొమ్మిది వందల యాభైఆరు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే) | **8.హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు:** గుంటూరు జిల్లా-522 402, నరసరావుపేట మండలం & సబ్ డివిజన్, పెదకూరపాడు గ్రామం & జిపిలో శరవన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బిల్డింగ్ పర్మిట్ నం.1168/0112/B/PDNKURDU/KPD/2021 ద్వారా జారీ అయిన బిల్డింగ్ పర్మిట్, పాత పట్టా నం.2589, డివిజన్/ఆర్.ఎస్. నం. 74-ఎ, ఎసిసిషీట్ పైకప్పుతో ఎసి. 1-46 సెంట్లు (3533 చదరపు గజాలు లేదా 2954.18 చదరపు మీటర్లు) నుంచి ఎసి 0-73 సెంట్ల కొలత ఖాళీ స్థలం. హెచ్.నం.13-155 **హద్దులు:** ఉత్తరం: తూమాటి భూమి, దక్షిణం: విక్రేత భూమి , తూర్పు: నాదెండ్ల కోటేశ్వరరావు భూమి, పడమర: ఆర్&బి రోడ్డు. | 9. రూ. 1,35,00000/- (ఒక కోటి ముప్పైఐదు లక్షల రూపాయలు మాత్రమే) 10. రూ.13,50,000/-( పదమూడు లక్షల యాభైవేల రూపాయలు మాత్రమే) 11. (బిడ్ పెంపుదల విలువ: రూ.5,000/-) | 12. 25-ఏప్రిల్-25, ఉ.11:00 నుండి మ.2:00 గం. (ప్రతిసారి ఐదు నిమిషాల అపరిమిత పొడిగింపుతో) 13. 24-ఏప్రిల్-25, సా.5:00 గం.వరకు. 14. 16 ఏప్రిల్-25, ఉ.11:00 గం. నుంచి సా.5:00 గం. వరకు. |

1. వివరాల కొరకు వెబ్‌సైట్ https://bankauctions.in/ & https://protium.co.in లను సందర్శించవలసిందిగా ఆసక్తిగల వ్యక్తులు/ బిడ్డర్లను కోరడమైనది. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ పై శిక్షణ కొరకు దయచేసి ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ నితేశ్ డి. పవార్ సంప్రదించు నం: 8142000725/ 8142000066. email id : nitesh@bankauctions.in/ info@bankauctions.in మరియు ఎం. దినేష్ ను email id : dinesh@bankauctions.in దయచేసి సంప్రదించగలరు.
• ఇ-వేలంలో పాల్గొనేందుకు నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://bankauctions.in & https://protium.co.in ని సందర్శించండి.
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) & నిబంధన 9(1) కింద ఇది చట్టబద్ధ 30 రోజుల విక్రయ నోటీసు కూడా.**

**తేదీ: 26-03-2025, ప్రదేశము: నగరం పాలెం, గుంటూరు** సం/- అధీకృత అధికారి, ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్